APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




V న్యూస్
మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక
e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com




సంపుటి :9 సంచిక : 200 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 25-12-2022 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-




# పరిశోధన..ఆవిష్కరణ..మన జీవన విధానంలో భాగం: మోదీ



**రాజ్‌కోట్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినహొజాతీయ విద్యా విధానం ద్వారా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా విద్యా వ్యవస్థకు రూపకల్పన చేశామని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం గతంలో కోల్పోయిన వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదని విమర్శించారు. రాజ్‌కోట్ లోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ 75వ అమృత మహోత్సవాల సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు. 2014లో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రముఖ విద్యా సంస్థలను గణనీయంగా పెంచామన్నారు.

భారతదేశపు ప్రాచీన గురుకుల విద్యా విధానాన్ని ప్రశంసించిన ప్రధాని.. అత్యున్నత జీవితం గడపాలంటే విజ్ఞాన సముపార్జనే సరైన మార్గమన్నారు. విద్యారంగంలో దేశం కోల్పోయిన వైభవాన్ని పునరుద్ధరించేందుకు సాధువులు, ఆధ్యాత్మిక వేత్తలు ఎంతగానో కృషి చేశారని చెప్పారు. " భారతదేశ ఉజ్వల భవిష్యత్ కోసం ప్రస్తుత విద్యా విధానం, విద్యా సంస్థలు ఎంతగానో దోహదం చేస్తున్నాయి. అందువల్ల దేశంలో విద్యారంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం. 2014 తర్వాత దేశ వ్యాప్తంగా వైద్యకళాశాల సంఖ్య 65 శాతం పెరిగింది. ఐఐటీ, ఐఐఐటీ, ఐఐఎం లాంటి ఉన్నత విద్యా సంస్థలను కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశాం" అని మోదీ అన్నారు.

విద్యా రంగంలో ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శిగా నిలుస్తోందని మోదీ పేర్కొన్నారు. ఆత్మతత్వం నుంచి పరమాత్మ తత్వం వరకు, ఆధ్యాత్మికత నుంచి ఆయుర్వేదం వరకు, సోషల్ సైన్స్ నుంచి సోలార్ సైన్స్ వరకు ఇలా అన్నింటా ప్రపంచదేశాలు భారత్‌ను అనుసరించాయని అన్నారు. లింగ సమానత్వం అనే అంశం తెరమీదకు రాకముందే భారత్‌లో మహిళలు, పురుషులతో పోటీ పడ్డారని అన్నారు. అప్పటి గురుకులాలు గార్గి, మైత్రేయి తదితర మహిళా పండితులను చర్చల్లో భాగం చేసి..లింగ సమానత్వంపై ప్రపంచానికి మార్గనిర్దేశం చేశాయని కొనియాడారు. ఇతర దేశాలు, రాజ్యాలు ఆయా రాజవంశాలతో గుర్తింపు పొందిన కాలంలో భారత్ మాత్రం గురుకులాల ద్వారా గుర్తింపు పొందింది" అని మోదీ అన్నారు.

కొన్ని శతాబ్దాలుగా.. భారతదేశంలోని గురుకులాలు సమానత్వం, సేవ, ఆప్యాయతకు ఉద్యానవనంలా మారాయని మోదీ అన్నారు. నలందా, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలు భారతదేశ వైభవానికి పర్యాయపదాలుగా ఉండేవన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు భారతదేశ జీవన విధానంలో భాగమని, ప్రస్తుతం మనం చూస్తున్న వైవిధ్యం వాటి ఫలితమేనని మోదీ అన్నారు. శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ నుంచి కనీసం 100–150 మంది వాలంటీర్లను ఈశాన్య రాష్ట్రాలకు పంపాలని మోదీ కోరారు. అక్కడి యువతతో మాట్లాడాలని, వారి జీవన విధానం గురించి రాయాలని సూచించారు.







# చెడిపోయిన వ్యవస్థతో యుద్ధం చేస్తున్నాం: సీఎం జగన్



**కడప:** జిల్లా పర్యటనలో భాగంగా రెండోరోజు శనివారంహొతన సొంత నియోజకవర్గం పులివెందులలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. పులివెందులలోహొడా. వైఎస్ఆర్ బస్ టెర్మినల్ ప్రారంభించడం సంతోషంగా ఉంది. మిగిలిన బస్టాండ్లకు రోల్‌మోడల్‌గా పులివెందుల బస్టాండ్ తీర్చిదిద్దాం. ఒకవైపు బస్ టెర్మినల్ పనులు కనిపిస్తున్నా నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు అని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు టెర్మినల్‌హొపనులు జరుగుతున్నా కూడా.. నెగెటివ్ మీడియాతో చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి చెడిపోయిన వ్యవస్థతో మనం యుద్ధం చేస్తున్నాం. ఈ వ్యవస్థలో చంద్రబాబు, టీడీపీతో పాటు ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, ఒక దత్తపుత్రుడుహొభాగం అయ్యారు. వీళ్ల తీరు ఎలా ఉందంటే..

చంద్రబాబు తీరు ఎలా ఉందంటే.. ఒకహొగ్లాస్‌లో 75 శాతం నీళ్లు ఉన్నా.. అసలు గ్లాసులో నీళ్లు లేవనే ప్రచారం చేస్తున్నారు. గతంలో అదే బడ్జెట్.. ఇప్పుడూ అదే బడ్జెట్. గత ప్రభుత్వం ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేకపోయింది? అని సీఎం జగన్ ప్రతిపక్ష టీడీపీని నిలదీశారు. కావాలనే మన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వం కన్నా మనం చేసిన అప్పులు తక్కువేనని సీఎం జగన్ స్పష్టం చేశారు.




# అన్నదాతలపై వాలంటీర్ల పెత్తనమా?: చంద్రబాబు



**బొబ్బిలి:** భారతదేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బొబ్బిలిలో 'ఇదేం ఖర్మ' మన రైతులకు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. "తెదేపా హయాంలో రైతులకు స్వర్ణయుగంగా ఉండేది. రైతులు పండించే పంట నేరుగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకున్నాం. పంటకు గిట్టుబాటు ధర రాకపోతే రైతులను అన్ని విధాలా ఆదుకున్నాం. డ్వాక్రా సంఘాలను పంపించి కల్లాల వద్దే కొనుగోలు చేశాం. సింగిల్ విండో విధానం ద్వారా రైతులకు కావాల్సింది ఇచ్చాం. ఉత్తరాంధ్రలో నీటిపారుదలకు రూ.1,550 కోట్లు ఖర్చు పెట్టాం" అని తెలిపారు.

"వాలంటీర్లు రైతులపై పెత్తనం చేస్తారా? ఆర్బీకేలను ఎందుకు పెట్టారు? జగన్ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కిందా? పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. మేం అనేక వ్యవస్థలను ప్రక్షాళన చేశాం. పాత వ్యవస్థలను ఎప్పుడూ రద్దు చేయలేదు. రైతుల పంటను మొబైల్ ద్వారా నేరుగా అమ్ముకోవడానికి అవకాశమిచ్చాం. దేశంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టింది తెదేపానే" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.









V న్యూస్

# తీరు మారితేనే సామరస్యం

దౌత్యరంగంలో మాటలకూ, చేతలకూ కాస్తయినా పొంతన ఉండాలి. లేనట్టయితే దేశాల మధ్య పరస్పర విశ్వాసం అడుగంటుతుంది. అవి ఇరుగు పొరుగు దేశాలైనప్పుడూ, వాటిమధ్య తీర్చు కోవాల్సిన జటిల సమస్యలున్నప్పుడూ మరింత జాగ్రత్తగా మెలగాలి. మొదటినుంచీ చైనా ఆ విషయంలో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తోంది. అదును చూసి దాడికి దిగటం, ఆ తర్వాత భారత్‌దే తప్ప న్నట్టు మాట్లాడటం, ఏమీ ఎరగనట్టు చర్చలకు రావటం దానికి రివాజుగా మారింది.

ఇంతక్రిత మైనా, ఈ రెండేళ్లనుంచైనా ఇదే వరస. సరిహద్దు ఘర్షణలపై ఈ నెల 20న చర్చలు జరుగుతాయన్న అవగాహన చైనాకుంది. అయినా అంతకు రెండు వారాలముందు... అంటే 9వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో గిల్లికజ్జాలకు దిగింది. దాని తీవ్రత గురించిన స్పష్టమైన సమాచారం విడుదల చేయకపోయినా 'ఈ ఉదంతంలో ఇరు పక్షాల సైనికుల్లోనూ కొందరు స్వల్పంగా గాయ పడ్డా'రని మన రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

భారత్ సైనిక కమాండర్ చొరవ తీసుకుని చైనా కమాండర్‌తో చర్చలు జరపటంతో సామరస్యత నెలకొందని ఆ ప్రకటన సారాంశం. చైనాతో మనకున్న 4,057 కిలోమీటర్ల పొడవైన వాస్తవాధీన రేఖ ప్రస్తుతానికి సరిహద్దుగా ఉంది. రెండేళ్లుగా పశ్చిమ సెక్టార్ (లద్దాఖ్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతం)లో తరచుగా చోటుచేసుకుంటున్న ఘర్షణలపై ఇంకా చర్చల ప్రక్రియ సాగుతోంది. మూడురోజులనాటి చర్చలు అందులో భాగమే.

ఈ చర్చల ప్రక్రియ పర్యవసానంగా ప్యాంగాంగ్ సో ప్రాంతంలో నిరుడు ఫిబ్రవరిలో, గోగ్రా హాట్ స్ప్రింగ్స్ లోని 17వ పెట్రోలింగ్ పాయింట్ నుంచి నిరుడు ఆగస్టులోనూ, అదే ప్రాంతంలోని 15వ పెట్రో లింగ్ పాయింట్ నుంచి నవంబర్ మొదట్లోనూ రెండు దేశాల సైన్యాలు వెనక్కు తగ్గాయి.

ఆఖరికి 20 మంది భారత జవాన్లను బలి తీసుకున్న తవాంగ్ ఘటన తర్వాత ఆ ప్రాంతంలో కూడా నెమ్మ దిగా సామరస్యం నెలకొంది. ఇలా పరిస్థితులు ఎంతో కొంత కుదుటపడుతున్నాయనుకుంటున్న దశలో తాజా చర్చలకు ముందే తూర్పు సెక్టార్‌లో చొరబాటుకు ప్రయత్నించటం చైనా కపటనీతికి నిదర్శనం.

చైనాతో కోర్ కమాండర్‌ల స్థాయిలో ఇంతవరకూ 16 విడతల చర్చలు జరిగాయి. ప్రతి సంద ర్భంలోనూ మన ప్రభుత్వం చర్చల తేదీని ముందుగానే ప్రకటించటం, ఆ చర్చలు పూర్తయ్యాక అందులోని ముఖ్యాంశాలను వివరిస్తూ ప్రకటన విడుదల చేయటం రివాజు. కానీ ఈసారి మాత్రం 17వ విడత చర్చల విషయంలో ఆ సంప్రదాయాన్ని పాటించలేదు. చర్చలు పూర్తయిన మూడు రోజుల తర్వాత మాత్రమే ప్రకటన వెలువడింది. కారణాలు ఊహించటం కష్టమేమీ కాదు.

తవాంగ్‌లో జరిగిన తాజా ఘర్షణలపై పార్లమెంటు ఉభయ సభల్లోనూ అలజడి రేగటం, ప్రభుత్వం ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేయటం ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టింది. ఇలాంటి సమయంలో చర్చలంటే భావోద్వేగాలు మరింత పెరుగుతాయి. అంతమాత్రాన ఏం జరుగుతు న్నదో దేశ ప్రజలకు వెంటవెంటనే తెలియజేయకపోవటం సరికాదని ప్రభుత్వం గుర్తించాలి. ఆ సంగతలా ఉంచి నిరంతర ఘర్షణ వాతావరణం ఏ దేశానికీ మంచిది కాదు. అయితే ఎల్లకాలమూ ఘర్షణ వాతావరణం ఉండటం సరికాదు.

స్పష్టమైన సరిహద్దు లేనిచోట భారీగా సైన్యాలను మోహ రించటం, ఎప్పుడో ఒకప్పుడు ఫలానా ప్రాంతం తమదేనంటూ కయ్యానికి దిగటం, ఘర్షణలు చోటుచేసుకోవటం పరిస్థితిని మరింత జటిలం చేస్తుంది. అది చివరకు యుద్ధంగా పరిణమించినా ఆశ్చర్యంలేదు. కనుక ఎంతటి క్లిష్ట సమస్యకైనా చర్చల ప్రక్రియ మాత్రమే పరిష్కార మార్గం.

అదే సమయంలో స్నేహం నటిస్తూనే ద్రోహ చింతనతో మెలగుతున్న చైనా కపటనీతిని బయటపెట్టడం కూడా అవసరం. మన సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే గత నెలలో ఎల్‌ఏసీ గురించి చెబుతూ అక్కడ పరిస్థితి స్థిరంగానే ఉన్నా అనూహ్యంగా ఉన్నదని వ్యాఖ్యానించిన సంగతి గుర్తుంచుకోవాలి.

ఒకపక్క కొవిడ్‌తో చైనా అల్లకల్లోలంగా ఉంది. కఠినమైన ఆంక్షలకు నిరసనగా రోడ్లపైకి వచ్చిన జనమే ఇప్పుడు బయటకు రావటానికి హడలెత్తుతున్నారు. ఏం చేయాలో చైనా సర్కారుకు పాలు బోవటం లేదు. దాన్నుంచి జనం దృష్టి మళ్లించటానికి కూడా ఎల్‌ఏసీలో చైనా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడి ఉండొచ్చు. వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవటానికి ప్రయత్నిస్తూనే, వాటితో సంబంధం లేకుండా ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకుందామని చైనా 80వ దశ కంలో ముందుకొచ్చింది.

అందువల్ల గత కొన్ని దశాబ్దాలుగా మనకన్నా ఎక్కువ లాభపడుతున్నది కూడా చైనాయే. కానీ అంతర్గతంగా అవసరం పడినప్పుడల్లా ఎల్‌ఏసీ వద్ద మంట పెట్టాలని చూస్తోంది. ఈ పోకడలు ఎంత త్వరగా విరమిస్తే చైనాకు అంత మంచిది. ఘర్షణలు ముదురుతున్న తీరు చూశాక మన దేశం ఎల్‌ఏసీలోని మూడు సెక్టార్లలోనూ చైనాతో సమానంగా మౌలిక సదుపా యాల మెరుగుకు చర్యలు తీసుకోవటం మొదలెట్టింది.

నిర్ధారిత సరిహద్దు లేనిచోట ఇరు దేశాలూ సైన్యాలను మోహరిస్తే, ఏదో ఒక పక్షం కయ్యానికి దిగుతుంటే సహజంగానే పరిస్థితులు ప్రమాద కరంగా పరిణమిస్తాయి. కనుక విజ్ఞతతో మెలగటం అవసరమనీ, అంతర్గత విషయాల్లోనైనా, విదేశీ సంబంధాల్లోనైనా శాంతి సుస్థిరతలు ఏర్పడాలంటే కొన్ని విలువలనూ, నియమ నిబంధనలనూ పాటించటం ముఖ్యమనీ చైనా నాయకత్వం గ్రహించాలి.

# ఇంజినీరింగ్ విద్యార్థులు సూపర్ స్టార్స్

## - ప్రముఖ యంగ్ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి



**(వి న్యూస్, చేబ్రోలు):** నాలుగు సంవత్సరాలు కష్టపడి ఇంజినీరింగ్ పూర్తిచేసేటటు వంటి అందరు విద్యార్థులు నా దృష్టిలో సూపర్ స్టార్సేనని ప్రముఖ యంగ్ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి పూర్వ విద్యార్థుల కలయికలో భాగంగా యూనివర్సిటీకు విచ్చేసిన యంగ్ డైరక్టర్ అనిల్ రావిపూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి మహోత్సవ్ కార్యక్రమంలో ఆరోజు నేను స్కిట్ డైరక్ట్ చేసి ఉండకపోతే నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండేవాడిని కాదన్నారు. అవకాశాలనేవి మన దగ్గరకు రావని... విద్యార్థులే వాటికి ఎదురెళ్లి తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలన్నారు. దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలన్నారు. వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను ఉపయోగించుకుంటే జీవితంలో విద్యార్థులు ముందుకు దూసుకెళ్లి పోవచ్చన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కోసం కెసిఆర్ ని కలుస్తున్నాం



**(వి న్యూస్ విజయవాడ):** బిఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కోసం జనవరి 26న ప్రగతి పవన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలవనున్నట్లు తెలంగాణ కార్యకర్త కొనిజేటి ఆదినారాయణ తెలిపారు. ఎవరైతే బిఆర్ఎస్ లో సభ్యత్వం కావాలనుకునేవారు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమ సంప్రదించవచ్చని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షులు గొరిపర్తి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం లో వ్యవసాయ్యాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుకున్నారని, ఆ సంకల్పంతోనే బిఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందని తెలిపారు. తెలంగాణ లో సంక్షేమ పథకాలు వలన గొర్రెల కాపరులయ్యిన తమకు ఉపాధి అవకాశాలు మెరుగున పడ్డాయన్నారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి కేసీఆర్ ను తాము కలిసామని ఆయనతో 2గంటల పాటు సుదీర్ఘంగా సమస్యల మీద చర్చించామని చెప్పారు. నీటిని సంరక్షించుకుంటే వ్యవసాయం, రైతులు బాగుపడతారని కేసీఆర్ తమకు చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీగా అన్ని రాష్ట్రాల్లో విస్తృత పరచాలని చెప్పారని, అందులో తాము భాగస్వాములు అవుతున్నామని చెప్పారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో తాము సభ్యత్వం తీసుకోబోతున్నట్లు వెల్లడించారు.

అనంతరం తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ కార్యకర్త కొనిజేటి ఆదినారాయణ మాట్లాడుతూ జనవరి 26న ప్రగతి భవన్ లో కేసీఆర్ ను కలవటానికి పెద్ద ఎత్తున 100కార్లతో బయలుదేరుతున్నామని చెప్పారు. ఎవరైనా ఆంధ్రా నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కావాలంటే 9491015222 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమని సంప్రదించవచ్చని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కోసం కెసిఆర్ ని కలుస్తున్నాం




**(వి న్యూస్ విజయవాడ):** బిఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కోసం జనవరి 26న ప్రగతి పవన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలవనున్నట్లు తెలంగాణ కార్యకర్త కొనిజేటి ఆదినారాయణ తెలిపారు. ఎవరైతే బిఆర్ఎన్ లో సభ్యత్వం కావాలనుకునేవారు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమ సంప్రదించవచ్చని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షులు గొరిపర్తి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం లో వ్యవసాయ్యాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుకున్నారని, ఆ సంకల్పంతోనే బిఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందని తెలిపారు. తెలంగాణ లో సంక్షేమ పథకాలు వలన గొర్రెల కాపరులయ్యిన తమకు ఉపాధి అవకాశాలు మెరుగున పడ్డాయన్నారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి కేసీఆర్ ను తాము కలిసామని ఆయనతో 2గంటల పాటు సుదీర్ఘంగా సమస్యల మీద చర్చించామని చెప్పారు. నీటిని సంరక్షించుకుంటే వ్యవసాయం, రైతులు బాగుపడతారని కేసీఆర్ తమకు చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీగా అన్ని రాష్ట్రాల్లో విస్తృత పరచాలని చెప్పారని, అందులో తాము భాగస్వాములు అవుతున్నామని చెప్పారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో తాము సభ్యత్వం తీసుకోబోతున్నట్లు వెల్లడించారు.

అనంతరం తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ కార్యకర్త కొనిజేటి ఆదినారాయణ మాట్లాడుతూ జనవరి 26న ప్రగతి భవన్ లో కేసీఆర్ ను కలవటానికి పెద్ద ఎత్తున 100కార్లతో బయలుదేరుతున్నామని చెప్పారు. ఎవరైనా ఆంధ్రా నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి సభ్యత్వం కావాలంటే 9491015222 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమని సంప్రదించవచ్చని సూచించారు.

# పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేత..




**(వి న్యూస్ మండవల్లి):** స్థానిక మండల కేంద్ర పంచాయతీ పరిధిలో పని చేస్తున్నటువంటి, పంచాయతీ సిబ్బందికి క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని, స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రాము సమక్షంలో, పంచాయతీ సర్పంచ్ మెండా ఝాన్సీ చేతుల మీదుగా, నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పండుగ సమయంలో పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేయడం ఎంత సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేబోయిన వీర్రాజు, బొమ్మన బోయిన గోకర్ణ యాదవ్, మెండా సురేష్ బాబు, నాగరాజు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పరులకు సేవ చేయడమే యేసు మార్గం-డాక్టర్ థామస్

## - క్రిస్మస్ సందర్భంగా వస్త్రాలు పంపిణీ



**(వి న్యూన్ విజయవాడ):** దహించు అగ్ని మినిస్ట్రీ ఆధ్వర్యంలో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపకులు,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏపీ చాప్టర్ ఉపాధ్యక్షులు డాక్టర్ థామస్ తెలిపారు. దహించు అగ్ని మినిస్ట్రీ ఆధ్వర్యంలో శనివారం కందుకూరి కళ్యాణ మండపం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవకులకు, పేదలకు, వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం దహించు అగ్ని మినిస్ట్రీ వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏపీ చాప్టర్ ఉపాధ్యక్షులు డాక్టర్ థామస్ మాట్లాడుతూ దేవాది దేవుడు మానవునిగా ఈ లోకంలో జన్మించిన రోజుని క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. క్రిస్మస్ అంటే మూడు విషయములను కలిగి ఉంటుందని, సైంటిఫికేషన్, చారిటీ, యూనిటీ అని వెల్లడించారు. మానవాళిని పాపముల నుండి విముక్తి చేయుటకు యేసు తన రక్తము తో శుద్ధి చేశారని చెప్పారు. మానవులు ఒకరితో ఒకరు ప్రేమగా మెలగాలని, అన్యోన్యత కలిగి ఉండాలని, ఇతరులకు సహాయం చేయాలని ఏసుక్రీస్తు ఉద్దేశమని తెలిపారు. అందుకే మదర్ తెరిస్సా తన జీవితకాలమంతయు నిరుపేదలకు, రోగులకు, అనాథలకు, సేవలను అందించారని చెప్పారు. జీవితం అంటే మనం చచ్చేదాకా కాదని, మానవుల మనసులో నిలిచే వరకు జీవించాలని ఆయన అన్నారు. మదర్ థెరీసా ఇతరులకు క్రియా రూపంగా ప్రేమను చూపించాలని ఏసుక్రీస్తు బోధలను తూచా తప్పకుండా పాటించారని అన్నారు. ఆ రీతిలోనే దహించు అగ్నిపర్య చర్యల ద్వారా నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలను అందించామని వివరించారు. ఈ సంవత్సరం క్రిస్మస్ ను పురస్కరించుకొని 10 లక్షల రూపాయలతో సేవకులకు, నిరుపేదలకు, వస్త్రములు అందిస్తున్నామని ఆ విధంగానే విజయవాడ, హైదరాబాదు, వరంగల్, రాజమండ్రి పట్టణాలలో అనేకులకు ఆహారమును, పండ్లను పంపిణీ చేసి క్రీస్తు ప్రేమను లోకానికి చాటి చెప్తున్నామని పేర్కొన్నారు.

# కైకాలకు ఘన నివాళులు



**(వి న్యూస్ మచిలీపట్నం):** కాపు సంక్షేమ సేన సూరిశెట్టి హరికృష్ణ ఆధ్వర్యంలో శనివారం కైకాల సత్యనారాయణహౌఅకాలమన్న చిందిస్తూ స్థానిక కోనేరు సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలదండ లేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన సినీ పరిశ్రమంలో సంపాదించుకుని కామెడీ యాక్షన్ హీరో విలన్ , ప్రత్యేకంగా యమధర్మరాజు పాత్రలో ఆయన పోషించిన నటనకు జనాలు మరువలేనిదని ఇప్పటికైనా కామెడీకి నవ్వుకుంటూ చెప్పుకుంటారు ఉంటారని ప్రశంసించారు అనంతరం సినిమా రంగమే కాకుండా మచిలీపట్నం ఎంపీగా గెలిచి మచిలీపట్టడానికి పలు అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా సినీ కార్మికులందరికీ వాళ్ళ అవసరాలొక్కి అండదండగా ఉండి వారికి కావాల్సిన సమస్యల పైన ఎన్నోసార్లు పోరాటం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పట్టణ కాపు సంక్షేమక్షేమ కార్యకర్తలు , ఇ , రంగా రాధా మిత్రమండలి అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు , కునప రెడ్డి శ్రీనివాస్ రావు , విన్నకోట సుబ్బారావు , ఘంటా సతీష్ కుమార్ , ఘంటసాల శ్రీరామచంద్రమూర్తి , పట్టణంలో ప్రముఖులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

## - జాయింట్ కలెక్టర్



**(వి న్యూన్ మచిలీవట్నం):** వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు పటిష్టవంతంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సారి వినియోగదారుల కమీషన్లలో కేసులను సమర్ధవంతంగా పరిష్కరించడం అనే అంశంపై వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో వినియోగదారుల కమీషన్లలో వినియోగదారుల హక్కులకు సంబంధించి ఫిర్యాదు కాబడిన కేసులలో 90 శాతం పరిష్కారం అయ్యాయన్నారు. కేవలం 500 రూపాయల నామినల్ ఫీజుతో వినియోగదారులు తమ హక్కుల సమస్యలపై జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు అప్పీలు చేసుకొనే సౌలభ్యం ఉందన్నారు. వినియోగదారులకు జరిగే మోసాలపై జిల్లా వినియోగదారుల ఫారమ్లలో ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల కమీషన్ – 1 జడ్జి ఎన్.పద్మారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, వాటి పరిరక్షణ చర్యల గురించి సమగ్రంగా వివరించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో సేవా లోపాలు, వస్తువుల నాణ్యతా లోపాలు జరిగినప్పుడు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం కింద వినియోగదారులకు కలిగిన నష్టాలు భర్తీ చేయుటకు ప్రయత్నిస్తామని అన్నారు. తొలుత డిఎస్ఓ వి.పార్వతి సభకు స్వాగతం పలికారు. అనంతరం వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వపోటీలలో విజేతలకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

జాతీయ వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక సంచిక మేలుకొలుపు బుక్లెట్, ఫుడ్ సేఫ్టీ శాఖ ముద్రించిన కల్తీకారం తయారు చేసేవారికి చట్టపరమైన హెచ్చరిక పోస్టర్లు ఈ సమావేశంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి పి.సీతాపతిరావు, తునిఖల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ఎన్విఎస్ ఈశ్వరరావు, అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాంజేద్రప్రసాద్, డిప్యూటీ డిఇఓ యువి. సుబ్బారావు, ఆహార భద్రతా అధికారి సిహెచ్ గోపాలకృష్ణ, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సైకం భాస్కరరావు, సీనియర్ అడ్వకేట్ ఎల్.బాలాజీ, వినియోగదారుల సేవా సంస్థల ప్రతినిధులు ఎల్. నాగాంజనేయులు, ఎండి.బాజీ, పి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి హెూమం



**(వి న్యూస్ మచిలీపట్నం):** శనివారం ఉదయం మచిలీపట్నం శివాలయం అయ్యప్ప దేవాలయంలో ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వనజ దంపతులు మరో 17 జంటలు తో అర్చకులు గూడూరు రామకృష్ణ శర్మ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించిన ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం జరిపారు.

# రావిని ఇప్పుడెదుర్కోవడం అంత "ఈజీ కాదు"

**- టిడిపికి కలిసి రాని కొత్త అభ్యర్థుల ఫార్ములా- గుడివాడలో పూర్వవైభవం దిశగా తెలుగుదేశం పార్టీ**

**- టిడిపి అధిష్టానం పరీక్షలను ఎదుర్కొని నిలబడిన రావి - ప్రజల మద్దతును కూడగట్టడంలోనూ విజయం**



**(వి న్యూస్ గుడివాడ):** కృష్ణాజిల్లా గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును ఇప్పుడు ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల నుండి వినిపిస్తున్న మాట. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరింది లేదు. దీనికి కారణం గెలుపు గుర్రాన్ని చేతిలో పెట్టుకుని టిడిపి అధిష్టానం ఊరంతా వెతుకుతోందన్న విమర్శలు వినిపించాయి. గుడివాడ టీడీపీ సీటు విషయంలో ఆ పార్టీ అధిష్టానం తప్పటడుగులు వేయడం కొత్తేమీ కాదు. 2004 ఎన్నికల్లోనే దీనికి బీజం పడిపోయింది. అప్పటివరకు ఎన్టీఆర్ తర్వాత మాజీ ఎమ్మెల్యే దివంగత రావి శోభనాద్రి చౌదరి కుటుంబమే గుడివాడ రాజకీయాలను శాసిస్తూ వచ్చింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి 2000 వ సంవత్సరం వరకు జరిగిన ఎన్నికల్లో ఒక్క 1989 ఎన్నికలు మినహా అన్నిసార్లు తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది. 2004 వరకు గుడివాడ ఎమ్మెల్యేగా రావి వెంకటేశ్వరావు పనిచేశారు. ఆ తర్వాత ఉన్నట్టుండి టిడిపి అధిష్టానం ఒక్కసారిగా అభ్యర్థిని మార్చేసింది. అప్పట్లో టిడిపి అధిష్టానం అవలంబించిన ఫార్ములా వర్క్ అవుట్ అయినట్టు కన్పించింది. 2004, 2009 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాలేకపోయినప్పటికీ గుడివాడలో మాత్రం వరుస విజయాలను నమోదుచేసింది. ఇక్కడే టిడిపికి కొత్త ట్విస్ట్ ఎదురయింది. మాజీ ఎమ్మెల్యే రావిని కాదని 2004, 2009 ఎన్నికల్లో టిడిపి అధిష్టానం కొత్త అభ్యర్థులకు సీటు ఇచ్చినప్పటికీ 2014 ఎన్నికల నాటికి టీడీపీ ఎమ్మెల్యేగా వున్న కొడాలి నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. వెళ్తూ, వెళ్తూ తెలుగుదేశం పార్టీలో ఉన్న కొంతమంది ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలను కూడా వెంట తీసుకెళ్లడం జరిగింది. దీంతో గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం సగానికి పడిపోయింది. ఈ పరిస్థితుల్లోనే తెలుగుదేశం పార్టీ పగ్గాలను తిరిగి రావి చేపట్టాల్సి వచ్చింది. అప్పటికే 2014 ఎన్నికలు సమీపించడంతో గుడివాడలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం కష్టతరంగా మారిపోయింది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైనప్పటికీ గుడివాడలో పార్టీ పూర్వ వైభవం కోసం రావి కృషి చేస్తూ వచ్చారు. 2019 ఎన్నికల నాటికి టిడిపి పటిష్టంగా తయారైంది. ఈ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం పాత పద్ధతిలోకి వచ్చి మరోసారి రావిని పక్కన పెట్టింది. మళ్లీ కొత్త అభ్యర్థిని రంగంలోకి దించింది. విజయవాడ నుండి దేవినేని అవినాష్ ను టిడిపి అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగింది. పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తూనే పెద్ద మనసుతో రావి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. ఈసారి కూడా కొత్త అభ్యర్థుల ఫార్ములా తెలుగుదేశం పార్టీకి కలిసి రాలేదు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన అవినాష్ ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అవినాష్ ఓటమికి నాన్ లోకల్ అభ్యర్థిని రంగంలోకి ఎక్కించడమే కారణమని అప్పట్లో విమర్శలు వచ్చాయి. దీంతో మళ్లీ గుడివాడలో తెలుగుదేశం పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. పార్టీ కష్ట కాలంలో ఉందని తెలిసినప్పటికీ మాజీ ఎమ్మెల్యే రావి మరోసారి గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బాధ్యతలను చేపట్టారు. గత మూడు ఏళ్లుగా పార్టీని పరుగులు పెట్టిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మంచి ఊపు, ఉత్సాహాన్ని తీసుకువస్తున్నారు. గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం రావి తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అధిష్టానం పెడుతున్న పరీక్షలన్నింటిని రావి ఎదుర్కొంటూ నిలబడ్డారు. ఇటీవల కాలంలో గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన "బాదుడే బాదుడు" కార్యక్రమానికి వచ్చినంత స్పందన ఏ కార్యక్రమానికి రాలేదు. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనూహ్య స్పందన వస్తోంది. రోజుకు ఐదారు గంటలు ప్రజల మధ్య గడుపుతున్నారు. ముఖ్యంగా వ్యాపార వర్గాలను కలిసి వారి మద్దతును కూడగడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు, వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను ఎండగడుతూ వస్తున్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రజల మద్దతును పొందడంలో రావి విజయం సాధించారు. గుడివాడలో ఎన్టీఆర్, దివంగత రావి శోభనాద్రి చౌదరి తర్వాత తెలుగుదేశం పార్టీలో తిరుగులేని శక్తిగా రావి ఎదిగారనడంలో ఎటువంటి సందేహం లేదు. తాజాగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం కొత్త అభ్యర్థుల ఫార్ములాను వదిలి గెలుపు గుర్రంగా ఉన్న రావిపైనే ప్రధానంగా దృష్టి పెట్టినట్టుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు రావి కూడా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు టిడిపి శ్రేణులతో కలిసి విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. 2024 ఎన్నికల్లో గుడివాడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలవాలన్న కసి రావిలో కన్పిస్తోంది. నిత్యం తెలుగుదేశం పార్టీ, చంద్రబాబుపై విమర్శనాస్త్రాలతో విరుచుకుపడుతున్న ఎమ్మెల్యే కొడాలి నానిని ఓడించి బదులు తీర్చుకుంటానని మాజీ ఎమ్మెల్యే రావి చెబుతున్నారు.

# జిల్లాలో ఇప్పటిదాకా 1.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

**- పునాదిపాడు ఆర్బీకే సందర్శించిన కలెక్టర్**

**- రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**



**(వి న్యూస్ మచిలీపట్నం):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 1.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో ఆర్బీకే సందర్శించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతున్నది ఆరా తీశారు. సంబంధిత రికార్డులు పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం శాంపిల్స్ తేమశాతం విశ్లేషించడం కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ ఆర్బీకే పరిధిలో 197 మంది రైతులు 930 ఎకరాల్లో ధాన్యం సాగు చేసినట్లు, ఇప్పటిదాకా 2,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. రైతుల ధాన్యానికి ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరలు, రైతుల సమస్యలపై టోల్ ఫ్రీ నెం.155251 ఆర్బీకే వద్ద ప్రదర్శించిన బోర్డులు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు రైతులకు చెల్లింపులు పూర్తి చేసినట్లు, ఈ అంశంలో ఎలాంటి సమస్య లేదని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాలన్నారు. నిబంధనల పట్ల రైతులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. రైతులు తమ పంటకోత తేదీ ఆర్బీకేలో తెలిపినయడల సిబ్బంది రైతు కల్లంలోనే శాంపిల్స్ సేకరించి, తేమశాతం ఆర్బీకే వద్ద పరిశీలించి, ఎఫ్ ఓ జనరేట్ చేస్తారని అన్నారు. ధాన్యం రవాణాకు అవసరమైన గోనె సంచులు, వాహనాలు ఏర్పాటు చేసి మిల్లులకు పంపుతారని, రైతులు మిల్లుల వద్దకు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ఆర్బీకేలను వాటి పరిధిలో గల మిల్లులకు అనుసంధానం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్ బీకేలో రైతు ధాన్యం సేకరించగానే ఆన్లైన్లో ఏ మిల్లుకు వెళ్లాల్లో ట్రక్ షీట్ జనరేట్ అవుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ దావులూరు గ్రామంలో బాలాజీ రైస్మిల్లు సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఇప్పటిదాకా ధాన్యం కొనుగోలు, నిల్వలు, కస్టంమిల్లింగ్ ప్రక్రియ కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు నిబంధనలు పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ సూచించారు. డీఎం సివిల్ సప్లయ్స్ శ్రీధర్, డిఎస్ఓ వి. పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మిస్టరీ కేసును చేదించిన నందిగామ పోలీసులు




**(వి న్యూస్ నందిగామ):** పోలీస్ నిఘా నేత్రల నుంచి నేరస్తులు తప్పించుకోవటం అసాధ్యమని నిరూపించిన నందిగామ పోలీసులు...18 నెలల క్రితం మృతి చెందిన మహిళ కేసును చెధించినట్లు వెల్లడించిననందిగామపట్టణ సీఐ కే సతీష్...మృతురాలి ఒంటిపై ఉన్న వస్తువుల ద్వారా నిందితుడిని అదుపులోకి తీసుకున్నపోలీసులు.. .నందిగామ పోలీస్ స్టేషన్ లో సీఐ కే సతీష్ విలేకరుల సమావేశం శనివారం నాడు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ మండలం అంబారుపేట గ్రామ శివారులో ఉన్న అన్నపూర్ణ టింబర్ డిపో సమీపంలో గత సంవత్సరం ఆగష్టు నెలలో ఒక మహిళ మృతదేహాన్ని కనుగొన్నట్లు తెలిపారు. విజయవాడ చిట్టినగర్ చెందిన తిన్నిల్కర్ రేఖ, కేదరేస్రావ్ పేటకు చెందిన ఉయ్యాల నాగ తిరుపతిరావు గత కొంతకాలంగా కలిసి ఉంటున్నారని, అంబారుపేట సమీపంలోని తమ బంధువులకి ఇంటికి వచ్చేటప్పుడు మద్యం మత్తులో అంబారుపేట దాటి రాంగ్ రూట్ లో తిరిగి వస్తున్న క్రమంలో రేఖ కిందపడి మరణించడంతో టింబర్ డిపో సమీపంలో విడిచిపెట్టి పరారయ్యాడని, ఎటువంటి అనుమానాలు లేని ఈ కేసును చాలెంజ్ గా తీసుకుని మృతురాలి ఒంటిపై వస్తువుల ద్వారా కేసును చేదించామని వివరించారు. అంబారుపేటటింబర్ డిపో వద్ద ప్రహరీ గోడ నిర్మాణం కోసం ముఠా కార్మికులు తవ్వుతుండగా దుర్వాసన వెదజల్లడంతో పోలీసువారికి సమాచారం అందజేయడం జరిగిందని, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ మృతదేహాన్ని వెలికి తీసి ఆమె ఒంటిపై ఉన్న వస్తువులను సేకరించి మిస్సింగ్ కేసును నమోదు చేయడం జరిగిందని. పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, డిసిపిమేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఏసిపినాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సిఐ కె సతీష్ మరియు ఎస్ఐలు పి సురేష్, ఎం పండు దొర పలు బృందాలుగా ఏర్పడి స్పెషల్ టీం ద్వారా ఖమ్మం, మధిర, కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు, జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, నల్గొండ, కోదాడ, విజయవాడ పరిసర ప్రాంతాల పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు కాబడిన మిస్సింగ్ కేసు వివరాలను సేకరిస్తున్న క్రమంలో విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒక మహిళ మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు తెలుసుకొని సదరు మిస్సింగ్ కేసులో మహిళ యొక్క కుటుంబ సభ్యులకు నందిగామ సమీపంలోని అనుమానాస్పదంగా మృతి చెందిన మహిళ యొక్క వస్తువులు గుర్తించడం జరిగిందని ఆయన వివరించారు.

# చిన పోతేపల్లి గ్రామంలో రైతుల పొలాలు సందర్శించిన మాజీ మంత్రి కొల్లు



**(వి న్యూస్ మచిలీపట్నం):** రైతులకు మద్దతుగా.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా వేధిస్తున్న రైతులకు మద్దతుగా ఈ రోజు సాయంత్రం 4.30 సమయంలో మచిలీపట్నం నియోజకవర్గం చిన పోతేపల్లి గ్రామంలో రైతుల పొలాలు సందర్శించి ధాన్యం పరిశీలించి అక్కడ నుంచే జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ వారికి, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి ఫోన్ ద్వారా విషయం తెలియజేసి సమస్య పై తక్షణమే స్పందించవలసిందిగా కోరిన మాజీ మంత్రి వర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర , వారితో పాటు కృష్ణా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గొపు సత్యనారాయణ, కుంచే దుర్గాప్రసాద్, తలారి సోమశేఖర్,మినవల్లి నాగేశ్వరరావు, వాలిశెట్టి తిరుమలరావు,కటం మధుసూదన రావు,లింగం విజయ్,కాగిత సుబ్రహ్మణ్యం కమ్మిల మధు, కమ్మిల మధు,బండి శ్రీరాములు,కాగిత శేషు, చిన పోతేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేను కూడా మీ బిడ్డ లాంటి వాడినే మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**(విన్యూస్. పిడుగురాళ్ల ):** మా కుటుంబం కష్టకాలంలో ఉన్న సమయంలో మాకు అండగా ఉన్నావయ్య శీనయ్య థాంక్స్ చెప్పిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి దుర్గాంబ. మాజీ ఎమ్మెల్యే దుర్గంబ అన్న మాటకు యరపతినేని లేదమ్మా..నేను కూడా మీ బిడ్డలాంటి వాడినే.. మీరు అలా అనకూడదు, మన రెండు కుటుంబాలకు ఉన్న బంధం 70సంవత్సరాలనుండి ఉన్నది, మనము రాజకీయాల కోసం కాదు కదమ్మా! కలిసింది. మీరు కష్ట కాలంలో ఉన్నప్పుడు నేను, నేను కష్టకాలంలో ఉన్నప్పుడు మీరు అండగా ఉండకపోతే ఇంక మన కుటుంబాలకు విలువేముంది. ఇప్పుడే కాదు భవిష్యత్ లో కూడా మన కుటుంబాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి, ఈ కేసులు విషయం అన్ని నేను చూసుకుంటాను మీరు ధైర్యంగా ఉండండి అన్నారు.

V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660


**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ప్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205


















# చిన పోతేపల్లి గ్రామంలో “ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**(వి న్యూస్ మచిలీపట్నం):** చిన పోతేపల్లి గ్రామంలో “ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి” కార్యక్రమంలో పాల్గొని ఈ ప్రభుత్వంలో ప్రజ సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, వారితో పాటు కృష్ణా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గొపు సత్యనారాయణ, కుంచే దుర్గాప్రసాద్, తలారి సోమశేఖర్,మినవల్లి నాగేశ్వరరావు ,వాలిశెట్టి తిరుమలరావు ,కటం మధుసూదన రావు,కాగిత సుబ్రహ్మణ్యం, కమ్మిల మధు,బండి శ్రీరాములు ,కాగిత శేషు,లింగం విజయ్, చిన పోతేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# వెంకయ్యనాయుడుచే అభినందనలు



**(వి న్యూస్ విజయవాడ):** ప్రాచీన తెలుగు భాష మూలాలను వెలుగులోకి తెస్తూ, “తెలుగు భాషకు ఆద్యులు – తెనుగోళ్ళు” సంకలన గ్రంథాన్ని ప్రచురణ చేయించిన పి.వి.ఎల్.ఎన్. రాజు, పిల్లి లక్ష్మీతులసి దంపతులను భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభినందించారు. క్రీ.శ. 575 సంఎలోనే రేనాడు రాజ్యాన్ని పరిపాలిస్తూ తొలిగా తెలుగుభాషకు సంపూర్ణ అక్షర రూపం కల్పించి, వాక్య నిర్మాణం చేసి తెలుగును తమ రాజ్యంలో రాజభాష (అధికార భాష)గా చేసి తొలి తెలుగు శాసనం కడప జిల్లా కమలాపురం తాలూకా కలమల్లలోనిహొహొచెన్నకేవస్వామి ఆలయ ప్రాంగణంలో వేయించారు. శాసనపూర్వక ఆధారాలతో రాజు దంపతులు సంకలన గ్రంథ రూపంలో ప్రచురణ చేయించారని విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, వెంకయ్యనాయుడికి వివరించారు. రాజు దంపతులు శనివారం ఉదయం వెంకయ్య నాయుడుహొని కలసి గ్రంధాన్ని అందించిహొషిరిడి సాయి బాబా శాలువాతో సత్కరించారు. ఈ గ్రంథము పై వెంకయ్యనాయుడు స్పందిస్తూ తెలుగు భాష ప్రపంచవ్యాప్తికి ఇలాంటి గ్రంథాలు దోహదపడగలవని అన్నారు. రచయితల మహాసభలకు విచ్చేసి ముఖ్య అతిథులకు, ప్రతినిధులకు సంకలన గ్రంథం అందచేత ప్రపంచ తెలుగు రచయితల మహాసభల ముఖ్య అతిథులుగా విచ్చేసిన , సభలకు హాజరు అయిన ప్రతినిధులందరికీ సంకలన గ్రంథాన్ని ఉచితంగా అందజేయడంపై పలువురు ప్రస్తుతించారు. ఈ మహాసభల్లో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తొలితెలుగు దివ్వె సంఘ అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి ఈ సభల్లో పాల్గొన్న తొలి తెలుగు దివ్వె, తెలుగు మూలాల అధ్యయన సంఘం, అధ్యక్షులు, సంకలన కర్త, గ్రంథంలోని అంశాలను ప్రస్తావిస్తూ ఎండకు ఎండి, వానక తడిచి శిధిలమైపోతున్న తొలి తెలుగు శాసనాలకు రక్షణ కల్పించి, భావితరాల కోసం తొలి తెలుగు శాసనాలన్నింటిని ఒకచోటకు చేర్చి మ్యూజియం ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి , పురావస్తు శాఖ వారి దృష్టికి తీసుకు రావాలని, వారు స్పందించకపోతే తెలుగు భాషాభిమానుల అందరూ ప్రతి ఒక్క ఒక్క రూపాయి ఇస్తే ఈ తొలి తెలుగు శాసనాలు పాడవకుండా కాపాడతానని ఆవిడ తెలియజేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో తననుహొహొఅతిథిగా ఆహ్వానించిన సభలహొహొఅధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్హొకి, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి.వి. పూర్ణచందుహొహొకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబర్ నేరాలపై కళాజాత ద్వారా అవగాహన




**(వి న్యూస్ పిడుగురాళ్ల):** సైబర్ నేరాలు,ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ గురజాల మండలంలోని మాడుగుల గ్రామంలోని రామాలయం వద్ద శుక్రవారం రాత్రి కళాకారులు టీం లీడర్ మాగులూరి రాంబాబు, పులిమెల భాస్కరరావులు కళాజాత నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూలు వారి సహకారంతో పిడుగురాళ్ల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్య నరసింహ నాయక్, మూడవత్ శివ నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే ఆర్థిక పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని, అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాకారులు టీం లీడర్ మాగులూరి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని దానికి సెల్ ఫోన్ నెంబర్,ఆధార్ నెంబర్ అనుసంధానం చేయించుకోవాలని తద్వారా మనకు తెలియకుండా ఎవరైనా మన అకౌంట్ నుండి ఎవరైన డబ్బును ట్రాన్స్ఫర్ చేసుకుంటే మన సెల్ కు మెసేజ్ వస్తుందని ఆ వెంటనే నగదు పోయిందనే విషయాన్ని గుర్తుపట్టి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సైబర్ క్రైమ్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు మూడు రోజుల్లో తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ శారద, డ్వాక్రా గ్రూపు సభ్యులు పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కళాకారులు ప్రదర్శించిన నాటికలు, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

























Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279